క్లుప్తంగా

పందిళ్లపల్లి వాసికి వివేకానంద పురస్కారం


నిటలాక్షేశ్వరరావు

వేటపాలెం: పందిళ్లపల్లికి చెందిన అధ్యాపకులు నిటలాక్షేశ్వరరావు వివేకానంద పురస్కారం అందుకున్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చర్స్ –2022 అవార్డు కై వసం చేసుకున్నాడు. భారత ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ ఇంజినీరింగ్ శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనలకు చేసినందుకు అవార్డు ప్రదానం చేసినట్లు నిటలాక్షేశ్వరరావు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిసెర్స్ చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో అందుకున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ సైన్స్ విద్యను బోధిస్తూ వివిధ హోదాల్లో పనిచేశారు. వైద్య రంగాల్లో మెడిసిన్ లెర్నింగ్, ఐవోటీ వంటి సాంకేతిక అంశాలపై చేసిన పరిశోధనలు అంతర్జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించటం అయినట్లు తెలిపారు.

బైకుపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు


క్షతగాత్రుడు శివ

అద్దంకి: బైకుపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలోని గరటయ్య కాలనీ సమీపంలో బుధవారం జరిగింది. అందిన సమాచారం మేరకు రాజీవ్ కాలనీకి చెందిన గోసాల శివ పని మీద రేణింగవరం బైకుపై వెళ్లన్నాడు. ఈ క్రమంలో బైకు నల్లవాగు సమీపంలోకి వెళ్లగానే అదుపు తప్పి బైకుపై నుంచి కిందపడిపోయాడు. దీంతో అతని చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఒంగోలు జీజీహెచ్‌కి తరలించారు.

ఘనంగా సీతారామ కల్యాణం

చినగంజాం: శ్రీరామ నవమి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దపల్లె పాలెం గ్రామంలోని సీతారామాలయం వద్ద బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కాపు దండుప్రోలు తిరుమల రావు, నాగేంద్రం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో సీతారామ స్వామి ఊరేగింపు జరిగింది.


సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు

మహిళల అభ్యున్నతితో మెరుగైన సమాజం


మహిళతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆమంచి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్

మార్టూరు: నేటి సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని పర్చూరు ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. మాజీ సీఎం చంద్రబాబు కరోనా సమయంలో కనబడను అనే నియమం పెట్టుకొని కుటుంబంతో పక్క రాష్ట్రంలో తల దాచుకుంటే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి గ్రామ వలంటీర్‌ల ద్వారా ప్రజలకు అందించిన సేవలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాయన్నారు. వలంటీర్‌లు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకమే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రూ 9.74 కోట్ల చెక్‌ను ఆమంచి అందజేశారు. అనంతరం బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీ వైస్ చైర్మన్ చుంచి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భుక్యా శాంతి భాయి, మార్టూరు సర్పంచ్ భూక్యా సునీతాబాయిలు జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. థాంక్యూ సీఎం అంటూ వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. మహిళలతో కలిసి ఆమంచి.. సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఏపీఎం రాజారత్నం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.


థాంక్యూ సీఎం అంటూ మహిళా గ్రూపులు వేసిన రంగవల్లిని పరిశీలిస్తున్న ఆమంచి

వైఎస్సార్ ఆసరా ఓ వరం

చీరాల రూరల్: ప్రతి ఏడాది మహిళల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేయడం మంచి పరిణామమని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక వీఆర్ఎస్అండ్ వైఆర్ఎన్ కళాశాల క్రీడామైదానంలో ఆసరా సంబరాలను అట్టహాసంగా నిర్వహించారు. రూ. 13,60,00000 చెక్కులను పంపిణి చేశారు.

ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ మాట్లాడుతూ గడపగపడకు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ మహిళల కోసం ఆసరా పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారుల కోలాటం, భరత నాట్యం అలరించాయి. జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్డీవో పి. సరోజిని, తహసీల్దార్ జి. ప్రభాకరరావు, ఎంపీడీఓ నేతాజీ, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఏపీఎం సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళి, పులి వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీను, అంకాల రెడ్డి, ఎరిపిల్లి రమణ, బిట్రా శ్రీను, మచ్చా సువార్త, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

అద్దంకి పట్టణాభివృద్ధికి కృషి


రైతు భరోసా కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య, గరటయ్య

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం అద్దంకిలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్యలను నివారించేందుకు చర్యలు చేపడతున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా 10వ వార్డులో సీసీరోడ్డు, డ్రైనేజీలకు, మహిళా మార్టులో వాటర్ ప్లాంట్‌కు, 17వ వార్డు సీసీ, డ్రైనేజీలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, వైస్ చైర్మన్‌లు పద్మేష్, అనంతలక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా 'జగనన్నే మాభవిష్యత్'

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాంక్షేమమే ధ్యేయంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యన్నారు. బుధవారం మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 20 వరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మానమ్మకం నువ్వే జగన్ అనేనినాదంతో ప్రతి గడపకు వెళ్తామన్నారు. గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి తేడాను ప్రజలకు తెలియజేస్తామన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, వైస్ చైర్మన్ పద్మేష్, ఎన్. కొండలు, సాంబిరెడ్డి, కొల్లా భువనేశ్వరి, కాకాని రాధకృష్ణమూర్తి, పూనూరి నరేంద్ర, ఇస్తర్ల వెంకటరావు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కృష్ణచైతన్య

ఆర్‌బీకేల ద్వారా మెరుగైన సేవలు

అద్దంకి రూరల్: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు మెరుగైన సేవలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం చక్రాయపాలెంలో నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే బీసీహెచ్ గరటయ్య, మండల పార్టీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణ, అవిశెన ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

అద్దంకి రూరల్: జగనన్న పాలనలో కుల, మతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం ఉప్పలపాడు సచివాలయం పరిధిలోని మైలవరం గ్రామంలో గడపగడపకు/ న ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, గ్రామసర్పంచ్ అనిల్, గ్రామనాయకులు పాల్గొన్నారు.


గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

ఉపాధి పనులతో గ్రామాల్లో అభివృద్ధి

యద్దనపూడి: ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకుంటే గ్రామాల్లో కూలీలకు ఉపాధి లభించటంతో పాటు గ్రామాభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని డ్వామా పీడీ వై. శంకర్‌నాయక్ అన్నారు. యద్దనపూడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మండల పరిధిలోని గ్రామాల్లో 2021–22 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత 15 రోజులుగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామని అనంతరం గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించామన్నారు. ఏపీడీ రావి భవాని, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ శోభన్‌బాబు, ఎస్సార్పీ చంద్రమోహన్, సర్పంచ్ వల్లేరు రేణుక, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, డీఆర్పీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజా వేదికలో పాల్గొన్న డ్వామా పీడీ శంకర్‌నాయక్, తదితరులు

17 కిలోల గంజాయి మొక్కలు స్వాధీనం

మార్టూరు: పర్చూరు సెబ్ అధికారులు బుధవారం రాత్రి దాడి చేసి నివాసాల మధ్య పెంచుతున్న గంజాయి మొక్క లను స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అదుపు లోకి తీసుకున్నారు .సీఐ యశోధర దేవి వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఆది జాంబవ కాలనీ లో పూల మొక్కల మధ్య గంజాయి మొక్క లు సాగు చేస్తున్నారనే సమాచారంతో అధికారులు రాత్రి పూట ఆకస్మికంగా దాడి చేశారు. సుమారు 17 కిలోల బరువు గల గంజాయి మొక్క లను పీకి స్వా. దీనం చేసుకుని కోటయ్యను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్ కు తరలించారు. పరారీ లో ఉన్న రెంబె నిందితు లు శాయమ్మ కోసం గాలిస్తున్నట్లు లిపారు.

వైభవంగా బొగ్గులకొండ తిరునాళ్ల

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామ సమీపంలోని బొగ్గుల కొండ వద్ద వేంచేసి ఉన్న యోగ ప్రసన్నాంజనేయస్వామి 46వ వార్షిక తిరునాళ్ల బుధవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు మొక్కుబడి ప్రభలతో స్వామివారి సన్నిధికి చేరి పొంగళ్లు పెట్టి నివేదించారు.


బల్లికురవ:అలంకరణలో యోగ ప్రసన్నాంజనేయస్వామి

తిరునాళ్లకు సహకరించండి

బల్లికురవ: బల్లికురవ సమీపంలోని ఈర్ల గంగమ్మ వార్షిక తిరునాళ్ల గురువారం ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, భక్తులు, ప్రభల నిర్వాహకులు సహకరించాలని ఇన్‌చార్జి సీఐ ఫిరోజ్ కోరారు. శనివారం ఎస్ఐ వి. వేమనతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

రూ. 5.01 లక్షలు పలికిన ఆలయ వేలం పాట

బల్లికురవ: బల్లికురవ సమీపంలోని ఈర్లగంగమ్మ ఆలయంలో పూజాది కార్యక్రమాలు చేపట్టేందుకు 5.01 లక్షలకు నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రూ. 5.01 లక్షలకు కై వసం చేసుకున్నారు. గత ఏడాది ఏల్చూరి వీరాంజనేయులు రూ. 4.4 లక్షలకు పాడారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు ఎనలేనివి


మందులు పంపిణీ చేస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

చీరాల టౌన్: సమాజ సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు ఎనలేనివని చీరాల డీఎస్పీ శ్రీకాంత్ అన్నారు. బుధవారం దేవాంగపురి పంచాయతీలోని కృపానగర్‌లో నెక్సు జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చీరాల పీపుల్స్ ట్రామా మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్యశిబిరాన్ని డీఎస్పీ శ్రీకాంత్ ప్రారంభించి మాట్లాడారు. సేవా కార్యక్రమాలను చేస్తున్న ఎన్జీవో సంస్థల సేవలను కొనియాడారు. వైద్యులు సాంబశివరావు, నాగూర్‌బాబు, కార్తీక్, సురేష్‌లు 89 మందికి వైద్య పరీక్షలు చేయగా చీరాల డీఎస్పీ శ్రీకాంత్ మందులు పంపిణీ చేశారు. సెక్రటరీ బాపూజీ, ఎస్.శివరామకృష్ణ, సుమన్‌రాజ్, దేవా, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ.. ముగ్గురికి గాయాలు

మేదరమెట్ల: మోటారు బైకులు ఢీ కొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన తిమ్మనపాలెం గ్రోత్ సెంటరు సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. మేదరమెట్ల వైపు నుంచి బూరేపల్లి కాలనీ వైపు వెళ్లేందుకు బైకును పక్కకు తప్పాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన మరో బైకు ముందు వెళుతున్న బైకును ఢీ కొంది. ముగ్గురికి రక్తగాయాలు కాగా 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.

ఆదర్శనీయ నేత బాబూ జగ్జీవన్ రామ్

- వైఎస్సార్ సీపీ రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ చైతన్య
- వాడవాడలా బాబూ జయంతి వేడుకలు

అద్దంకి: అదర్శనీయ నేత, మాజీ ఉప ప్రధాన బాబూ జగ్జీవన్ రాం అని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. జగ్జీవన్ రాం జయంతి పురస్కరించుకుని కట్టకిందపాలెంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో నాయకులు నడవాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ బాచిన చెంచుగరటయ్య అన్నారు. మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, ఆ పార్టీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, సందిరెడ్డి రమేష్, లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన చైర్మన్ నర్రావుల కొండలు, పూనూరి నరేంద్ర, పార్టీ వివిధ విభాగాల నాయకులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పాలెపోగు శేషయ్య, వడ్లమూడి వెంకట్రావు చెప్పులు కుట్టుకునే సమయంలో నీడ కోసం రెండు గొడుగులను అందజేశారు. వాసవి వనిత క్లబ్ గవర్నర్ ఉమా అన్నపూర్ణ, ప్రెసిడెంట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. సంతమాగులూరులో విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈవో కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.


అద్దంకి: విగ్రహానికి పూలమాల వేస్తున్న చైతన్య

మేదరమెట్ల: బాబూ జయంతిని పురస్కరించుకొని కొరిశపాడు జగ్జీవన్ నగర్‌లో గల ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ విజయకుమార్ మాట్లాడుతూ సమాజానికి జగ్జీవన్‌రాం చేసిన సేవలు మరువలేనివన్నారు. వరద మురళీకృష్ణ, తేళ్ల శ్రీనివాసరావు, గ్రామస్తులున్నారు. బొడ్డువానిపాలెంలో గుంటూరి దేవదాసు పూలమాలవేసి నివాళులర్పించారు.

కేశవరప్పాడు (కారంచేడు): జగ్జీవన్‌రాం భారత జాతిరత్నంగా పేరొందారని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చిరుమల సుధాకర్ మాదిగ అన్నారు. బుధవారం కేశవరప్పాడులో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు కార్యక్రమాల్లో బండారు వెంకటేశ్వర్లు, పారి సుధాకర్, ధనరాజుపల్లి నాగరాజు పాల్గొన్నారు.


పర్చూరు: నివాళులర్పిస్తున్న దృశ్యం

బల్లికురవ: సర్పంచ్ పందిరి అంజిబాబు, నక్కబొక్కలపాడులోని పలువురు నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు పి. నాగయ్య మాదిగ, మందా వీరనారాయణ, కందుకూరి పేతురు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు బండి గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ నెహ్రూ.. బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చినగంజాం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి. రత్నకుమారి, బాబూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఎస్. నరసింహారావు, సుధాకర్, దీక్షితులు, పవన్ కుమార్, శ్రీదేవి, శ్రీనివాసరావు, నాగరాజు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాబూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డీటీ జి. గీతారాణి, ఏఎస్ఓ జె. పుష్పలత పాల్గొన్నారు.


కారంచేడు: ఆదిపూడిలో నివాళులర్పిస్తున్న ఎస్సీ నాయకులు


అద్దంకి: చెప్పులు కుట్టుకునే వ్యక్తికి గొడుగు అందిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు


కొరిశపాడులో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


చినగంజాం: నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు

చలివేంద్రం ప్రారంభం

జె.పంగులూరు: మండలంలోని ముప్పవరంలో ఉమేష్‌చంద్ర ఆటోయూనియన్ ఆధ్వర్యంలో, చలివేంద్రాన్ని రేణింగవరం ఎస్సై తిరుపతిరావు బుధవారం ప్రారంభించారు. ఆటో యూనియన్ లో గత 40 మంది సభ్యులు గ్రామస్తుల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రయాణికుల సంక్షేమం కోసం ఈ చలివేంద్రం ఆటో యూనియన్ ఏర్పాటు చేయటంపై అభినందించారు. ఆటో వర్కర్స్ తను సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటున్నారన్నారు. ప్రమాదాలు లేకుండా చూస్తున్నారని, ప్రయాణికులను వారి గమ్య స్థానం సురక్షితంగా చేరుస్తున్నారన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షులు దానియేలు, వైఎస్సార్ సీపీ పంగులూరు మండల రైతు సంఘం నాయకుడు తోట రామాజనేయులు, ఎంపీటీసీ పూసల గంగాధర్ ఆటోయూనియన్ నాయకులు పాల్గొన్నారు.


ముప్పవరంలో చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎస్సై తిరుపతిరావు